# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శనివారం | 15 మార్చి 2025 | పేజీలు 8


# దళితులను మోసం చేయడమే మీ విధానమా

- కేసీఆర్ దీక్ష చేస్తాననటం విడ్డూరం
- జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై ఎంపి చామల

హైదరాబాద్ పెన్ పవర్:సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తామనటం విడ్డూరంగా ఉందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. దళితులపై, దళిత నాయకులపై మీకున్న ఆలోచన విధానం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఉద్యమ సమయం నుంచే కేసీఆర్ దళితులను మోసం చేశారని ఆరోపించారు.

- మిగతా 4లో...





డోలు వాయిస్తున్న సీపీ సన్‌ప్రీత్ సింగ్

# హోలీ సంబరం... రంగుల మయం

## రంగుల మయంగా హైదరాబాద్ రోడ్లు.. ఘనంగా కామదహనం

- హెూలీ సంబరాలు: యూత్ డీజే సౌండ్స్.. రైన్ డ్యాన్స్.. రంగులతో రెచ్చిపోతున్న కుర్రకారు
- డాన్స్ చేస్తూ ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకుంటున్న మల్లా రెడ్డి
- బోయిన్పల్లిలో తన నివాసంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి హెూలీ సంబరాలు జరుపుకున్నారు
- డప్పు కొడుతూ, చిన్నపిల్లలను ఉత్సాపరుస్తూ, డాన్సులు వేస్తూ తన సతీమణికి రంగులు పూసి హెూలీ వేడుకల్లో మల్లారెడ్డి పాల్గొన్నారు
- తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని మల్లారెడ్డి కోరారు

-4లో

హైదరాబాద్ లో హెూలీ వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో జనాలు .. యూత్ హెూలీ ఆడి చిందేస్తున్నారు. రంగు జల్లుకుంటూ కేరింతలు కొడుతున్నారు. చిన్నా.. పెద్ద.. ఆడ.. మగ .. తేడా లేకుండా సంబరాల్లో మునిగి తేలిన్నారు. ప్రతి గల్లీలో కుర్రకారు డీజే సాంగ్స్.. రెయిన్ డ్యాన్స్‌లతో ఉర్రూతలూగిస్తారు.

సెట్‌బ్యాకుల్లో శరవేగంగా షెడ్డు నిర్మాణం..




# సెట్‌బ్యాకుల్లో... అక్రమ షెడ్డు నిర్మాణం

## అసలే అక్రమ నిర్మాణం..! ఆపై సెట్‌బ్యాకులు కూడా ఆక్రమించి ప్రమాదకర కట్టడం..

- కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసి సర్కిల్-25 ప్రమాదకర నిర్మాణాలకు నిలయం..
- సుచిత్ర రోడ్డులో ఫాక్స్‌సాగర్ నాలా నడి బొడ్డున మార్వాడీ అక్రమ నిర్మాణం పూర్తి..
- అద్దెకు సిద్దంగా ఉంచినప్పటికీ మామూళ్ళ మత్తులో సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్..
- దగ్గరలోనే గతంలో రెసిడెన్షియల్ పర్మిషన్‌తో ఐదంతస్తుల కమర్షియల్ కాంప్లెక్స్..
- తాజాగా సెట్‌బ్యాకుల్లో అక్రమ నిర్మాణ పనులు, కాంపౌండ్ వాల్‌పైనే షెడ్డు గోడలు..
- అక్రమ భవనంలో కింద డోమినోస్, పైన హెూటల్ (లాడ్జ) నిర్వహణ..
- అదే భవనంలో ఇప్పుడు సెట్‌బ్యాకుల్లో అక్రమ షెడ్డు నిర్మాణానికి శరవేగంగా పనులు..
- జీహెచ్ఎంసి సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం..
- ప్రజలను రిస్కులో పెట్టే విధంగా కట్టడాలు.. ప్రమాదం సంభవిస్తే..! కాలి బూడిదే..!

ఫాక్స్‌సాగర్ నాలా మీదనే నిర్మించిన అక్రమ నిర్మాణం.. 2024 ఆగష్టు 16న సీజ్ చేసినా, ఇలా పూర్తి..



కుత్బుల్లాపూర్, పెన్ పవర్, మార్చి 14: టౌన్‌ప్లానింగ్ అధికారులు టిజి-బిపాస్ మున్సిపల్ చట్టాన్ని ధిక్కరించి విధులు నిర్వర్తిస్తున్నారు.. అనుమతులు ఒకరకంగా..! నిర్మాణాలు మరోరకంగా నిర్మించి ప్రమాదకర కట్టడాలుగా రూపొందుతున్నాయి.. అయినప్పటికీ అధికారుల విధుల్లో పారదర్శకత లోపిస్తుంది.. సంబంధిత కట్టడాలు "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లకి" ఏమాత్రం అర్హత లేకపోయినా..! అధికారులని ప్రసన్నం చేసుకుంటే సరిపోతుందని నిరూపిస్తున్నారు.? దీంతో సంబంధిత భవనాలు వెంటనే వాడుకలోకి వస్తున్నాయి.. ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేకుండా విద్యుత్ కనెక్షన్‌లు, వాటర్ కనెక్షన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లాంటి మౌళిక వసతులు కల్పించ కూడదని నిబంధనలు ఉన్నప్పటికీ..! అనుమతులు తీసుకున్న ఇలాంటి అక్రమ కట్టడాలు జీహెచ్ఎంసిలో 98 శాతం ఉన్నాయని అనడంలో అతిశయోక్తి లేదు..

-2లో




# ముదిరాజుల కుటుంబాలను ఆదుకుంటాం..

## ముదిరాజ్‌ల కార్పోరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్..

- ముదిరాజుల కార్పోరేషన్ నుండి నిరుపేద ముదిరాజుల కుటుంబాలకు ఆర్థిక సాయం..
- స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఏ ప్రభుత్వంలో ముదిరాజ్ లకు గుర్తింపు లేదు..
- సీఎం రేవంత్‌రెడ్డి ముదిరాజు సంఘానికి మొదటి సారిగా కార్పొరేషన్ ఏర్పాటు..
- మొదటి చైర్మన్‌గా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు..
- మహబూబాబాద్ జిల్లా రామచంద్రాపురంలో ముదిరాజుల ముఖ్యులతో సమావేశం..
- మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులను కలుసుకొన్న చైర్మన్..
- తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజు,

-3లో

సెట్‌బ్యాకుల్లో శరవేగంగా షెడ్డు నిర్మాణం..




# సెట్‌బ్యాకుల్లో... అక్రమ షెడ్డు నిర్మాణం


## అసలే అక్రమ నిర్మాణం..! ఆపై సెట్‌బ్యాకులు కూడా ఆక్రమించి ప్రమాదకర కట్టడం..

**టౌన్‌ప్లానింగ్ అధికారులు టిజి-బిపాస్ మున్సిపల్ చట్టాన్ని ధిక్కరించి విధులు నిర్వర్తిస్తున్నారు.. అనుమతులు ఒకరకంగా..! నిర్మాణాలు మరోరకంగా నిర్మించి ప్రమాదకర కట్టడాలుగా రూపొందుతున్నాయి.. అయినప్పటికీ అధికారుల విధుల్లో పారదర్శకత లోపిస్తుంది.. సంబంధిత కట్టడాలు "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లకి" ఏమాత్రం అర్హత లేకపోయినా..! అధికారులని ప్రసన్నం చేసుకుంటే సరిపోతుందని నిరూపిస్తున్నారు.? దీంతో సంబంధిత భవనాలు వెంటనే వాడుకలోకి వస్తున్నాయి.. ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేకుండా విద్యుత్ కనెక్షన్‌లు, వాటర్ కనెక్షన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లాంటి మౌళిక వసతులు కల్పించ కూడదని నిబంధనలు ఉన్నప్పటికీ..! అనుమతులు తీసుకున్న ఇలాంటి అక్రమ కట్టడాలు జీహెచ్‌ఎంసిలో 98 శాతం ఉన్నాయని అనడంలో అతిశయోక్తి లేదు.. కుత్బుల్లాపూర్, పెన్ పవర్, మార్చి 14:**

కుత్బుల్లాపూర్ జీహెచ్‌ఎంసి సర్కిల్–25 పరిధిలో పట్టణ ప్రణాళిక అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలను ప్రమాదంలో పెడుతుంది.. కమర్షియల్ పర్మిషన్‌లు ఇవ్వాల్సిన చోట, ఇంటి నిర్మాణానికి అనుమతులు జారీచేస్తూ.. వ్యాపార సముదాయాలు నిర్మిస్తుంటే మామూళ్ళ మత్తులో బరితెగించి సహకరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. చారిత్రక నాలాపైనే ఓమార్వాడి బిల్డర్ శ్రీదర్ అక్రమ కట్టడాలు చేపడుతుంటే..! సీజ్ చేశామని, కోర్టు ఆర్డర్ ఉందని, జీహెచ్‌ఎంసి అధికారులు కుంటి సాకులు చెపుతూ..! అక్రమార్కులకు పరోక్షంగా సహకరిస్తున్నారు.. సర్కిల్–25 టౌన్‌ప్లానింగ్ అధికారుల సౌజన్యంతో సుచిత్ర రోడ్డులో ఫాక్స్‌సాగర్ నాలాపై ఈ అక్రమ నిర్మాణం పూర్తి చేయించారు.. దీనికి సమీపంలోనే ట్రు వ్యాల్యూ ఎదురుగా గతంలోనే అధికారుల సహాయసహకారాలు అందించిన ఓ ఐదంతస్తుల అక్రమ కట్టడంలోనూ సర్కిల్–25 పట్టణ ప్రణాళిక అధికారుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తుంది..గల్లీ రోడ్డుకు స్టిల్ట్ ప్లస్ 5 అంతస్తులకు ఇంటి పర్మిషన్ తీసుకున్న మార్వాడీ ఓ వ్యాపార సముదాయాన్ని నిర్మించాడు..

**అసలు నిర్మాణమే అక్రమంగా నిర్మించారంటే..! కొసరుగా బరితెగించి సెట్‌బ్యాకులు కూడా కబ్జా చేయడం అంటే సాహసమే.. ఈ వ్యవహారంలో అధికారుల అండ దండలు లేకుండా సాధ్యమేనా..? ఫాక్స్‌సాగర్ నాలా స్థలంలో మార్వాడీకి చెందిన, బిల్డర్ శ్రీదర్ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణంపై, అసలు చర్యలు ఉంటాయా..? ముడుపులకే ప్రాధాన్యత ఇస్తారా..? నాలా వెడల్పు (2018 ప్రకారం) 100 ఫీట్లు.. ఇరువైపులా 30 ఫీట్లు బఫర్ ఉండాలి.. ఇరిగేషన్ అధికారులు లంచాలకే ప్రాధాన్యత ఇస్తున్నారంటే.. జీహెచ్‌ఎంసి సర్కిల్-25 అధికారులు కూడా అదే దారిలో పయనిస్తున్నారా..? సీజ్ చేసిన నిర్మాణం నిరాటంకంగా పూర్తిచేయడానికి సహకరించినా..! ఆతర్వాత అద్దెకు బోర్డు పెట్టినా చర్యలు లేవంటే..! ఇక అక్రమార్కులకు పచ్చజెండా ఊపినట్టేనా..?**

**కుత్బుల్లాపూర్ జీహెచ్‌ఎంసి కార్యాలయంలో ఒక డిప్యూటీ కమిషనర్.. ఒక అసిస్టెంట్ సిటీ ప్లానర్.. ఒక టౌన్‌ప్లానింగ్ సెక్షన్ సూపర్‌వైజర్.. టాస్క్ ఫోర్స్ కమిటీకి అక్రమ కట్టడాల సమాచారం చేరవేసే "న్యాక్ ఇంజనీర్‌లు" చైన్‌మెన్‌లు.. వీళ్ళ అందరిపైన, ఒక జోనల్ కమిషనర్, ఆపై జీహెచ్‌ఎంసి కమిషనర్.. ఇంతమంది ఉన్నప్పటికీ..ఇలాంటి అక్రమ కట్టడాలు యధేచ్చగా నిర్మిస్తున్నారు.. అయినా ఫాక్స్‌సాగర్ నాలా నడిమిట్లనే కడుతుంటే, చర్యలు తీసుకోకుండా నిర్మాణం పూర్తి చేయించిన ఘనులు ఈ సర్కిల్-25 అధికారులు..**




భవన నిర్మాణంలోని సెట్‌బ్యాకుల స్థలం వృధా పోకుండా. అక్రమ షెడ్డు నిర్మాణం..

- కుత్బుల్లాపూర్ జీహెచ్‌ఎంసి సర్కిల్-25 ప్రమాదకర నిర్మాణాలకు నిలయం..
- సుచిత్ర రోడ్డులో ఫాక్స్‌సాగర్ నాలా నడి బొడ్డున మార్వాడీ అక్రమ నిర్మాణం పూర్తి..
- అద్దెకు సిద్దంగా ఉంచినప్పటికీ మామూళ్ళ మత్తులో సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్..
- దగ్గరలోనే గతంలో రెసిడెన్షియల్ పర్మిషన్‌తో ఐదంతస్తుల కమర్షియల్ కాంప్లెక్స్..
- తాజాగా సెట్‌బ్యాకుల్లో అక్రమ నిర్మాణ పనులు, కాంపౌండ్ వాల్‌పైనే షెడ్డు గోడలు..
- అక్రమ భవనంలో కింద డోమినోస్, పైన హొటల్ (లాడ్జ్) నిర్వహణ..
- అదే భవనంలో ఇప్పుడు సెట్‌బ్యాకుల్లో అక్రమ షెడ్డు నిర్మాణానికి శరవేగంగా పనులు..
- జీహెచ్‌ఎంసి సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం..
- ప్రజలను రిస్కులో పెట్టే విధంగా కట్టడాలు.. ప్రమాదం సంభవిస్తే..! కాలి బూడిదే..!




2024 ఆగష్టు 16న ఫాక్స్‌సాగర్ నాలాపై కట్టడాన్ని జీహెచ్‌ఎంసి సర్కిల్-25 సీజ్..ఫైల్‌ఫోటో..




ఫాక్స్‌సాగర్ నాలాపై అక్రమ నిర్మాణం.. 2024 జూలై 19న ఇలా.. ఫైల్‌ఫోటో..

## అద్దె కక్కుర్తితో సెట్‌బ్యాకులు కబ్జా..

రెసిడెన్షియల్ పర్మిషన్‌తో కమర్షియల్ భవనం నిర్మించిన కొద్దిరోజుల్లోనే.. ఓ అక్రమ నిర్మాణదారుడు.. ఇపుడు అదే అక్రమ నిర్మాణానికి చుట్టూ ఉన్న సెట్‌బ్యాకుల స్థలం ఆక్రమణతో కమర్షియల్‌గా అద్దెకు ఇవ్వడానికి అక్రమ షెడ్డు నిర్మాణానికి శుక్రవారం పనులు ప్రారంభించారు.. అయితే భవనం చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్‌పైనే అక్రమ షెడ్డుకు గోడలు నిర్మించడం విశేషం..సదరు నిర్మాణ దారుడు తప్పుల మీద తప్పులు చేస్తుంటే..! సంబంధిత అధికారలు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని..! ప్రమాదాలు సంభవిస్తే ఎలా కాపాడుతారని పలువురు ప్రశ్నిస్తున్నారు.. మున్సిపల్ చట్టాలను నిర్వీర్యం చేసి, అధికారులు అందినకాడికి దండుకుంటున్నారని ఆరోపిస్తున్నారు..




ఫాక్స్‌సాగర్ నాలా మీదనే నిర్మించిన అక్రమ నిర్మాణం.. 2024 ఆగష్టు 16న సీజ్ చేసినా, ఇలా పూర్తి..

# ముదిరాజుల కుటుంబాలను ఆదుకుంటాం..


## ముదిరాజ్‌ల కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్..





- ముదిరాజుల కార్పొరేషన్ నుండి నిరుపేద ముదిరాజుల కుటుంబాలకు ఆర్థిక సాయం..
- స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఏ ప్రభుత్వంలో ముదిరాజ్ లకు గుర్తింపు లేదు..
- సీఎం రేవంత్‌రెడ్డి ముదిరాజు సంఘానికి మొదటి సారిగా కార్పొరేషన్ ఏర్పాటు..
- మొదటి చైర్మన్‌గా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు..
- మహబూబాబాద్ జిల్లా రామచంద్రాపురంలో ముదిరాజుల ముఖ్యులతో సమావేశం..
- మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులను కలుసుకొన్న చైర్మన్..
- తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజు,

**మహబూబాబాద్ జిల్లా,పెన్ పవర్ మార్చి 14:**స్వాతంత్ర్యం ఏర్పడిన 77 ఏళ్ళ చరిత్రలో ముదిరాజులకు గుర్తింపు తెచ్చిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంటూ ముదిరాజుల మొట్టమొదటి కార్పోరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కొనియాడారు.. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా రామచంద్రాపురం కాలనీలో ముదిరాజుల ముఖ్య నాయకులు, మత్స్య పారిశ్రామిక సంఘాల అధ్యక్షులతో కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతావనిలో నాటి నుండి నేటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం కుడా ముదిరాజులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ముదిరాజు సంఘానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి తనను మొట్టమొదటి చైర్మన్‌గా నియమించడం సంతోషంగా ఉందన్నారు.. బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో తిరిగి ముదిరాజుల కుటుంబాల పరిస్థితిలు ఏవిధంగా ఉన్నాయో అధ్యాయనం చేసి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.. కార్పోరేషన్ నుంచి ప్రభుత్వ పరంగా వచ్చే నిధులను నిరుపేద ముదిరాజుల కుటుంబాలకు అందించాలనే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద సామాజికవర్గమైన ముదిరాజ్ కులం సామాజిక, ఆర్థిక పరిస్థితులపై కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్‌రెడ్డికి పూర్తి అవగాహన ఉందని అన్నారు.. రాజకీయంగా గాని ,విద్యా పరంగా గానీ , ఉద్యోగ పరంగా గానీ ముదిరాజులకు పెద్దపీట వేయాలని కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు.. ఈ కార్యక్రంలో తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజు, డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, అల్లుడు జగన్ ముదిరాజ్, దుండి వెంకటేశ్వర్లు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు..





# సీఎం రేవంత్ ఢిల్లీ నుంచి సాధించిన పని లేదు... తెచ్చిన రూపాయి లేదు: కేటీఆర్

- ముఖ్యమంత్రి రేవంత్‌పై 'ఎక్స్' వేదికగా కేటీఆర్ ధ్వజం
- సీఎం 39 సార్లు ఢిల్లీ వెళ్లి మీడియా ముందు సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నారని విమర్శ
- హామీల అమలు చేతగాక గాలి మాటలు, గబ్బు కూతలు అని మాజీ మంత్రి మండిపాటు

హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి 39 సార్లు ఢిల్లీ వెళ్లి మీడియా ముందు సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నారని, కానీ అక్కడి నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తేలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. ఓటేసి మోసపోయాం అని జనం చివాట్లు పెడుతుంటే ఢిల్లీలో చక్కర్లు కొడుతున్నావ్ అని ధ్వజమెత్తారు. నీళ్లు లేక పంటలు ఎండిపోతే కనీసం సాగునీళ్లపై సమీక్ష కూడా చేయడం లేదన్నారు. మొహం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు... ఆడ లేక పాతగజ్జెలు అన్నట్లు హామీల అమలు చేతగాక గాలి మాటలు, గబ్బు కూతలు అని మాజీ మంత్రి మండిపడ్డారు.





# దళితులను మోసం చేయడమే మీ విధానమా

- మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నోసార్లు దళితులను అవమానించారన్నారు. నాడు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న రాజయ్యను బర్తరఫ్ చేశారని, అందుకు ఎలాంటి కారణాలు చెప్పదేలన్నారు. ప్రణబ్? ముఖర్జీ హైదరాబాద్ వస్తే ఆయన కాళ్లు మొక్కారని, కోవింద్? వస్తే మాత్రం కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. దళితులను మోసం చేయడమే ఆ పార్టీ విధానంగా ఉందన్నారు.


## రైల్వేస్టేషన్‌లోనే గర్భిణి ప్రసవం.. మానవత్వం చాటుకున్న రైల్వే పోలీసులు




**హైదరాబాద్ పెన్ పవర్:** సికింద్రాబాద్ రైల్వే పోలీసులు మానవత్వం చాటుకున్నారు. ఓ నిండు గర్భిణి అయిన ప్రయాణికులరాలు సుఖ ప్రసవం అయ్యేలా సాయం చేశారు. ఒడిశాకు చెందిన మహెూజీ అనే మహిళ తన భర్తతో కలిసి దుండిగల్ లో ఉంటోంది. వైజాగ్ వెళ్లేందుకు దంపతులిద్దరూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు వచ్చారు.
గర్భిణీ అయిన మహెూజీకి పురిటి నొప్పుడు ఎక్కువ కావడంతో అక్కడే ఉన్న ఆర్పీఎఫ్? పోలీసులు... ఎమర్జెన్సీ యూనిట్? కు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడకు చేరుకున్న 108 సిబ్బంది ఆమెకు అక్కడే ప్రసవం చేశారు. ఆర్పీఎఫ్? మహిళా కానిస్టేబుళ్లు ఒక బెడ్? షీట్? తో గర్భిణీకి రక్షణగా నిలిచారు. మహెూజీ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలిద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు.

## 24క్యారెట్ల గోల్డ్ స్వీట్స్ ఎప్పుడైనా చూశారా.. కేజీ రూ. 50వేలు

హెూలీ సందర్భంగా యూపీలో తయారీ




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశమంతా రంగులతో హెూలీ జరుపుకుంటున్న వేళ ఉత్తరప్రదేశ్? లోని ఓ స్వీట్? షాపు నిర్వాహకుడు బంగారం పూతతో తయారు చేసిన స్వీట్లు అమ్మకానికి పెట్టారు. 24 క్యారెట్ల బంగారంతో చేసిన ఆ స్వీట్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అయితే వాటి ధర కిలోకు రూ.50వేలుగా బోర్డు పెట్టారు. కేజీ కొనలేం. ఒక్క స్వీటు చాలనుకుంటే మాత్రం రూ.1,300లు చెల్లించాలి. స్వీటుపై బంగారు పూత పూయడంతో పాటు అందులో ప్రత్యేకమైన డ్రైఫ్రూట్స్ నింపినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ స్వీట్ ఫొటోలు నెట్టింట వైరల్? గా మారాయి.

# హెూలీ సంబరం.. రంగుల మయం

- మొదటి పేజి తరువాయి

నగరవాసులు రంగులతో చిందేస్తున్నారు. హ్యాపీ హ్యాపీగా హెూలీ సంబరాలు జరుపుకుంటున్నారు. హైదరాబాద్ వీధులు రంగులమయంగా మారాయి. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి. డ్యాన్స్‌లు చేస్తూ.. కేరింతలు కొడుతూ హెూలీ వేడుకలు చేసుకుంటున్నారు.
అయితే హెూలీ పండుగ.. ముస్లింలు అతి పవిత్రంగా రంజాన్ మాసంలో శుక్రవారం కావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తగా గట్టి నిఘా ఏర్పాటు చేశారు. హెూలీని శాంతియుతంగా జరుపుకోవాలని విద్యార్థులకు పోలీసులు సూచించారు. చైతన్యపురిలో చిన్నారులు రంగులు పూసుకుంటూ డ్యాన్స్‌లు.. డీజే సౌండ్స్ తో హెూరెత్తించారు.మేడ్చల్ జిల్లా దమ్మాయి కీసరలో హెూలీ పండుగ వేడుకల్లో కామదహనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ రోజు ( మార్చి 14) ఉదయం నుండి చిన్నారులు హెూలీ కలర్లతో .. దోస్తులతో కలసి హెూలీ వేడుకలు నిర్వహించుకుంటున్నారు.

### కంటోన్మెంట్ లో మాజీ మంత్రి మల్లారెడ్డి..

బోయినపల్లిలోమాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే.. మల్లారెడ్డి.. ఆయన అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. .. డప్పు కొడుతూ, చిన్నపిల్లలతో కలిసి మాజీమంత్రి.. ఎమ్మెల్యే మల్లారెడ్డి డాన్సులు వేస్తూ తన సతీమణికి రంగులు పూసి హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు... తెలంగాణ ప్రజలు సుఖశాంతాలతో ఉండాలని మల్లారెడ్డి కోరారు..

### కూకట్ పల్లి..మలేషియన్ టౌన్ షిప్‌లో..

గేటెడ్ కమ్యూనిటీల్లో హెూలీ సంబరాల కోసం ఏర్పాట్లు ఆర్గనైజర్లు ఏర్పాట్లు చేశారు. కూకట్పల్లి లోని మలేషియన్ టౌన్ షిప్ లో ఘనంగా హెూలీ సంబరాలు అంబనాన్ని తాకాయి. విద్యార్థులు.. ఎంప్లాయిూస్? రంగులు పూసుకుంటూ.. డ్యాన్స్ లు చేస్తూ కేరింతలు కొడుతున్నారు. ఫన్ యాక్టివిటీస్ లో పాల్గొంటూ.. జనాలు సందడి చేస్తున్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో యువత హెూలీసంబరాల్లో పాల్గొంటూ డీజే సౌండ్స్.. డ్యాన్స్‌లతో రెచ్చిపోయారు.

### షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో హెూలీ సంబరాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానికులతో కలిసి హెూలీ ఆడారు. యువకులతో రంగులు చల్లుతూ పాటలకు స్టెప్పులు వేశారు. ప్రతి ఒక్కరు హెూలీ పండుగ సంతోషంగా జరుపుకోవాలని జీవితం రంగుల మయమయ్యే దారిని ఎంచుకోవాలని అన్నారు.

### వరంగల్‌లో....

హెూలీ వేడుకలు జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వయోభేదం లేకుండా పిల్లలు, పెద్దలు, యువత రంగుల్లో మునిగితేలారు. మహిళలు సైతం హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నూతన సీపీ సన్‌ప్రీత్ సింగ్, పోలీసు అధికారులు బ్యాండ్ వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకున్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, ఏఎస్పీ మనన్‌భట్, అదనపు డీసీపీ సురేష్‌కుమార్, పోలీసు అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ, ఈవీ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. కలెక్టర్ ప్రావిణ్య తన క్యాంపు కార్యాలయంలో హెూలీ సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావు, టీజీవో జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కమిషనరేట్‌కు వచ్చి సీపీతో కలిసి హెూలీ ఆడారు.

# గతంలో అలా చేసినందుకు క్షమించండి అంటూ సుప్రీత వీడియో.. ఏం జరిగిందంటే..?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీయల్ సీజన్ రానుండటంతో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ ఊపందుకున్నాయి.. దీంతో కొందరు కేటుగాళ్ళు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లకి డబ్బు ఆశని ఎరగా వేసి క్షణాల్లో వేలు, లక్షల సంపాదించవచ్చు అంటూ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేయిస్తున్నారు.. దీంతో ముల్లుని ముళ్ళుతోనే తీయాలని సైబర్ క్రైమ్ పోలీసులు భావిస్తూ ఇదే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లని ఉపయోగిస్తూ బెట్టింగ్ యాప్స్ ని నిర్మూలించేందుకు ప్లాన్ చేస్తున్నారు.
ఇందులో భాగంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లతో బెట్టింగ్ యాప్స్ ని డిలీట్ చెయ్యాలని, బెట్టింగ్స్ ఆడద్దని అవగాహన కల్పిస్తున్నారు.. తెలుగు నటి సురేఖవాణి కూతురు సుప్రీత సోషల్ మీడియా వినియోగించేవారికి సుపరిచితమే.. ఐతే సుప్రీత హెూలీ సందర్భంగా బెట్టింగ్ ప్రమోషన్స్ పై అవగాహన కల్పిస్తూ ఓ వీడియోని షేర్ చేసింది. ఇందులోభాగంగా మొదటిగా



అందరికి హెూలీ శుభాకాంక్షలు తెలియజేసింది.. ఆ తర్వాత కొంతంది ఇన్‌ఫ్లుయెన్సర్‌లు తెలిసో తెలియకో సోషల్ మీడియాలో బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేశారని అందులో తాను కూడా ఒకరని తెలిపింది..
అయితే ఇప్పుడు తాను పూర్తిగా బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ పూర్తిగా ఆపేశానని, మీరు కూడా ఎవరైనా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లు బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేస్తుంటే చూసి ప్రభావితం అవ్వకండని సూచించింది.. తాను గతంలో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమించాలని కోరింది.. ఈజీ మనీ కి అలవాటు పడవద్దని.. అలాగే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసేవారిని ఫాలో అవ్వద్దని తెలిపింది..
ఈ విషయం ఇలా ఉండగా ఈమధ్య సుప్రీత ఫోటో షూట్లు, వీడియోలు షేర్ చేస్తూ బాగానే ఫ్యాన్ ఫాలోయింగ్ ని సంపాదించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడికి ఇన్స్టాగ్రామ్ లోదాదాపుగా 8 లక్షల పైచిలుకు ఫాలోవర్స్ ఉన్నారు. గతంలో సినీ ఇండస్ట్రీపై ఇంట్రెస్ట్ లేదంటూనే హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తోంది. ఈ క్రమంలో బిగ్ బాస్ కంటెస్టెంట్ హీరోగా నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది..

# జగదీశ్ రెడ్డికి ఇంకా అహంకారం తగ్గలేదు: కాంగ్రెస్ నేత పటేల్ రమేశ్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ అధికారం కోల్పోయినా ఆ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డికి అహంకారం ఇంకా తగ్గలేదని టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి అన్నారు. స్పీకర్ పట్ల ఆయన అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. అసెంబ్లీ నుండి తనను అన్యాయంగా సస్పెండ్ చేశారని జగదీశ్ రెడ్డి అనడం విడ్డూరమన్నారు. ఆయనకు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. ఈసారి ఆయనకు డిపాజిట్ కూడా దక్కదని అన్నారు.

గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, రాజీనామా చేసి వస్తే, ఎవరు చేసింది సరైనదో ప్రజలే తేల్చుతారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ నాయకులు సభలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. స్పీకర్ పట్ల మాజీ మంత్రి చేసిన వ్యాఖ్యలను ఎవరు సమర్థించరని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్ష పాత్రను పోషిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు.

గతంలో రబ్బర్ చెప్పులు, డొక్కు స్కూటర్ మీద తిరిగిన జగదీశ్ రెడ్డికి ఇన్ని వేల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఓ నియంతలా వ్యవహరించి వేల కోట్ల రూపాయలను దోచుకున్నారని ఆరోపించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ 12 సీట్లకు 11 సీట్లలో ఓడిపోయిందని అన్నారు. జగదీశ్ రెడ్డి ఒక్కరే గెలిచారని గుర్తు చేశారు. ఇంకా అధికారంలో ఉన్నామనే అహంభావంతో ఆయన మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. స్పీకర్ పట్ల జగదీశ్ రెడ్డి ప్రవర్తించిన తీరుకు ఆయనను పూర్తి కాలం సభ నుంచి సస్పెండ్ చేయాలని అన్నారు.

# భార్య అలాంటి చాటింగ్ చేస్తే ఏ భర్త సహించగలడు?: మధ్యప్రదేశ్ హైకోర్టు

- మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు
- వివాహానంతరం భార్యాభర్తలు హుందాగా వ్యవహరించాలన్న కోర్టు
- పర పురుషులతో భార్య అశ్లీల సంభాషణలను తప్పుబట్టిన ధర్మాసనం
- భర్తను మానసికంగా హింసించడం కిందికే వస్తుందని స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:**వివాహానంతరం భార్యాభర్తలు స్నేహితులతో హుందాగా, గౌరవంగా వ్యవహరించాలని, శృతి మించితే అది మనోవేదనకు దారితీస్తుందని మధ్యప్రదేశ్ హైకోర్టు పేర్కొంది. దిగువ కోర్టు మంజూరు చేసిన విడాకులను సవాలు చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ జస్టిస్ వివేక్ రొసియా, జస్టిస్ గజేంద్ర సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

భార్య మరో పురుషుడితో అశ్లీల చాటింగ్ చేస్తే అది భర్త పట్ల క్రూరత్వంగా పరిగణించబడుతుందని కోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ (భార్య) తన పురుష స్నేహితుడితో లైంగికపరమైన విషయాలు చర్చిస్తూ అసభ్యంగా సంభాషించినట్లు కోర్టు గుర్తించింది. ఈ తరహా ప్రవర్తనను ఏ భర్త సహించలేడని ధర్మాసనం తేల్చి చెప్పింది. స్నేహితులతో సంభాషణ మర్యాదగా ఉండాలని, హద్దులు దాటితే అది దాంపత్య జీవితానికి చేటు చేస్తుందని కోర్టు అభిప్రాయపడింది. ఒకవేళ జీవిత భాగస్వామికి అభ్యంతరం ఉన్నప్పటికీ అలాంటి కార్యకలాపాలను (చాటింగ్) కొనసాగిస్తే, అది నిస్సందేహంగా మానసిక హింస కిందకు వస్తుందని కోర్టు స్పష్టం చేసింది.

2018లో ప్రేమ వివాహం చేసుకున్న జంట మధ్య మనస్పర్థలు తలెత్తాయి. భార్య తన పాత ప్రియుళ్లతో అసభ్యంగా చాటింగ్ చేస్తోందని భర్త ఆరోపించగా, ఆమె వాటిని ఖండించింది. తన మొబైల్‌ను హ్యాక్ చేసి, తప్పుడు సందేశాలు సృష్టించారని ఆరోపించింది. అంతేకాకుండా, భర్త తన గోప్యతను ఉల్లంఘించాడని, రూ.25 లక్షల కట్నం డిమాండ్ చేశాడని ఆరోపించింది.

అయితే, భర్త ఆరోపణలకు బలం చేకూరుస్తూ ఆమె తండ్రి కూడా తన కూతురు బాయ్‌ఫ్రెండ్‌తో అసభ్యంగా చాటింగ్ చేసినట్టు సాక్ష్యం చెప్పడంతో దిగువ కోర్టు ఇచ్చిన విడాకుల తీర్పును హైకోర్టు సమర్థించింది.

# పెరుగుతున్న ఉష్ణోగ్రతలు... తెలుగు రాష్ట్రాల్లో నుంచే ఒంటిపూట బడులు

- తెలంగాణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఒంటిపూట బడులు
- ఏపీలో ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒంటిపూట బడులు
- పదో తరగతి పరీక్షలు జరిగే కేంద్రాల్లో మధ్యాహ్నం నుంచి ఒంటిపూట బడులు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు రాష్ట్రాల్లో మార్చి నెలలోనే సగటు కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఆయా తెలుగు రాష్ట్రాల విద్యాశాఖలు ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రకటించాయి. ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో పాఠశాలల సమయంలో మార్పులు చేశాయి.తెలంగాణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నాయి. పదో తరగతి పరీక్షలు జరిగే కేంద్రాల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. రేపటి నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులను కొనసాగనున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో, విద్యాశాఖ విద్యార్థులకు రేపటి నుంచి ఒంటిపూట బడులు ప్రకటించింది. ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలని పేర్కొంది.

# అర్ధరాత్రి జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**జగిత్యాల, పెన్ పవర్:** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం అర్ధరాత్రి సమయంలో జగిత్యాల టౌన్ కోరుట్ల,మెట్ పల్లి పోలీస్ స్టేషన్ల లోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్పీ అర్ధరాత్రి సమయంలో పోలీసుల పెట్రోలింగ్,గస్తీ పరిస్థితి ఏ విధంగా ఉందని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీడీ బుక్ ను పరిశీలించారు. ఆ సమయంలో స్టేషన్‌లో ఉన్న సిబ్బంది వివరాలు, విధులను అడిగి తెలుసుకున్నారు. రాత్రి డ్యూటీ వివరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .

## ఇటుక బట్టీల్లో హోలీ సంబరాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లా అన్నారం గ్రామ పరిధిలో ఉన్న ఇటుక బట్టీల్లో ఒడిశా వాసులు హోలీ సంబరాళ్లు అంగరంగా వైభవంగా జరుపుకున్నారు. ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న ఒడిశా రాష్టానికి చెందిన లేబర్లు ఒకరిఒకరు రంగులు పూసుకుంటు అనందంతో పండుగ జరుపుకున్నారు. అన్నారం మాజీ సర్పంచ్ మురళి హోలీ పండుగ కోసం ఇటుకబట్టిల్లో అన్ని ఏర్పాట్లుచేశారు. అనంతరం పండుగా సందర్బంగా మాజీ సర్పంచ్ మురళిని ఒడిశా వాసులు సన్మానించారు. మురళి మాట్లాడుతూ బతుకు తెరువు కోసం మన రాష్టానికి వచ్చిన వాళ్లకి పండుగలోటు ఉండకూడదని ప్రతి పండగకు ఇలా అన్ని ఏర్పాట్లుచేస్తూ వాళ్లతో పాటు నేను కూడ పండగ జరుపుకుంటాము

## స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదు: పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ పెన్ పవర్:**'సభ నీ ఒక్కడిది కాదు' అని స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అనడం సరికాదని, అసెంబ్లీలో ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా బీఆర్ఎస్ నేతలు ఉద్దేశపూర్వకంగా ఈరోజు నిరసనలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. శాసనసభలో స్పీకర్ స్థాయిని తగ్గించేలా ఆయన మాట్లాడారని విమర్శించారు.
స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ధర్నాలు చేయడం, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్లే నిరసన తెలపడం హాస్యాస్పదమని ఆయన వ్యాఖ్యానించారు. జగదీశ్ రెడ్డి చేసిన పొరపాటును బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం గుర్తించి, ఆయనను మందలిస్తుందనుకుంటే నిరసనలు చేపట్టడం విడ్డూరమని అన్నారు. బీఆర్ఎస్ నేతల తీరును ప్రజలు గమనించాలని కోరారు.

## జిల్లా ప్రజలకు ,పోలీసు అధికారులకు, సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు


**హైదరాబాద్ పెన్ పవర్:**జిల్లా పోలీస్ కార్యాలయంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. పోలీస్ అధికారులు, సిబ్బంది తో ఉత్సహంగా, సంతోషంగా హోలీ వేడుకలు నిర్వహించారు.. హోలీ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగుల పండుగ హోలీ అందరికీ సంతోషం కలగాలని, మీ జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, వెలుగులను నింపాలని ఎస్పీ ఆకాంక్షించారు తెలిపారు.
ఈ వేడుకల్లో అదనపు ఎస్పి భీమ్ రావు, డీఎస్పీలు రఘు చందర్, రాములు, సిఐలు ఆరిఫ్ అలీ ఖాన్, రాం నరసింహారెడ్డి వేణుగోపాల్, సురేష్, కృష్ణారెడ్డి, రవి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, మరియు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజాసింగ్ వ్యాఖ్యలతో రేవంత్ రెడ్డి దొరికిపోయారు... రహస్య సమావేశం సిగ్గుచేటు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ బీజేపీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహస్యంగా సమావేశం కావడం సిగ్గుపడాల్సిన విషయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కోవర్టులు ఉన్నారని రంకెలు వేసే రాహుల్ గాంధీకి, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలతో దొరికిపోయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకునే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు.తెలంగాణ బీజేపీకి చెందిన కొందరు నాయకులు రేవంత్ రెడ్డితో రహస్యంగా భేటీ అవుతున్నారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన ఆరోపణలు చేసినట్టు వచ్చిన పత్రికా కథనాన్ని తన 'ఎక్స్' వేదికగా పంచుకున్న కేటీఆర్ విమర్శలు గుప్పించారు."బీజేపీ నేతలతో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహస్య సమావేశాలా.. సిగ్గు.. సిగ్గు..!" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న వ్యక్తి అధికారిక సమావేశాలు నిర్వహించాలి కానీ ఈ చీకటి సమావేశాలు పెట్టడమేమిటని ప్రశ్నించారు. ఇలాంటి దిక్కుమాలిన చిల్లర రాజకీయాలు తెలంగాణ నేలపై ఇంత వరకు ఎప్పుడూ చూడలేదని పేర్కొన్నారు.ఒకవైపు బయటకు బీజేపీ నేతలతో కుస్తీపడుతున్నట్లు పోజులు కొట్టి, దొంగచాటుగా దోస్తీ చేసే ఈ నీచ సంస్కృతికి తెరలేపడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఏ గూడుపుఠాణి చేయడానికి ఈ తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నారో దమ్ముంటే ముఖ్యమంత్రి బయటపెట్టాలని కేటీఆర్ నిలదీశారు.పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా, ఒక్క సమీక్ష నిర్వహించే సమయం లేని ముఖ్యమంత్రికి, ఈ రహస్య సమావేశాలకు మాత్రం సమయం దొరకడం క్షమించలేని ద్రోహమని అన్నారు.
అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రిగా ముద్రపడి, ఇక ఏ క్షణంలోనైనా తన సీఎం కుర్చీ చేజారే సూచనలు కనిపించడం వల్లే ముఖ్యమంత్రి బీజేపీతో ఈ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోందని అన్నారు. ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని ఆగంచేసి, డర్టీ పాలిటిక్స్ చేస్తున్న ఈ రాబందు రాజకీయాలను తెలంగాణ సమాజం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించదని పేర్కొన్నారు. రెండు ఢిల్లీ పార్టీలకు తెలంగాణ సమాజం కర్రు కాల్చి వాతపెడుతుందని ఆయన పేర్కొన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ హోలీ సమ్మేళనం



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఉతెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ మరియు పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు ఘనంగా హ్వాలీ సమ్మేళనము నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత ల ,ఆర్డీవో పి.మధుసూదన్ ,లను కలిసి వారికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సీనియర్ సిటీజేన్స్ కార్యాలయం ఆవరణలో హ్వాలీ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సామాజిక అంతరాలకు అతీతంగా వయో భేదం లేకుండా అందరూ కలిసి చేసుకునే సామూహిక వేడుక హ్వాలీ పండుగ అని అన్నారు.సాధారణ రోజుల్లో ఆర్థిక స్థాయిలు,హోదా ల వల్ల కలవని వారు కూడా కుల మతాల కతీతంగా హోలీ రోజున కలిసిపోతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎండి. యాకూబ్,సీనియర్ సిటీజేన్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కే.సత్యనారాయణ,పెన్షనర్స్,సీనియర్ సిటీజేన్స్ నాయకులు దేవేందర్ రావు,నారాయణ,కండ్లే గంగాధర్,దుబ్బేశం,ప బ్బా శివానందం,రాజ్ మోహన్, లక్ష్మీనారాయణ,ఒజ్జల బుచ్చిరెడ్డి,సౌడాల కమలాకర్,వెల్ముల ప్రభాకర్ రావు,స్వామి,దేవా రెడ్డి,ఎండి. యాకూబ్,కస్తూరి శ్రీమంజరి,విజయలక్ష్మి,జలజ,బైరి రాధ,తదితరులు పాల్గొన్నారు.

# అనురాగ్ యూనివర్శిటీ బ్రాండ్ అంబాసిడర్గా విజయ్ దేవరకొండ



**హైదరాబాద్ పెన్ పవర్:** చఅనురాగ్ విశ్వవిద్యాలయం, తెలంగాణా యొక్క మొట్టమొదటి ప్రైవేట్ విశ్వవిద్యాలయం తన వార్షిక దినోత్సవం 'సినర్జీ 2ఐ25'ని గురువారం రాత్రి నగరంలోని వెంకటాపూర్‌లోని తన క్యాంపస్‌లో జరుపుకుంది. ఈ వేడుకకు సినీ నటుడు, యూత్ ఐకాన్ విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయ్ దేవరకొండతో వైబ్రాన్స్ అనుభూతి చెందేందుకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మీ విశ్వవిద్యాలయం, దాని పనితీరు మరియు విజయాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి కాబట్టి నేను మీకు ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకున్నాను అని విజయ్ దేవరకొండ పది వేల మందికి పైగా గుమిగూడిన విద్యార్థులు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. నేను బయటి ప్రపంచానికి మీ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రాతినిధ్యం వహిస్తాను. అనురాగ్ యూనివర్శిటీ తెలంగాణకు గర్వకారణమని, ఇది రాష్ట్రంలోని మొట్టమొదటి ప్రైవేట్ విశ్వవిద్యాలయమని నటుడు ప్రకటించారు. మీ కలలను తెలుసుకోవడానికి, మీ ఆకాంక్షలను, మీ కథలను వినడానికి నేను ప్రతి సంవత్సరం ఇక్కడికి వస్తాను మరియు నేను మీ ప్రశ్నలను తీసుకుంటాను మరియు నేను చేయగలిగిన విధంగా వాటికి సమాధానం ఇస్తాను. అర్జున్ రెడ్డిలో నటించినప్పుడు నేనెవరో ఎవరికీ తెలియదు. నాకు లభించిన ప్రేమ మరియు మద్దతు మీలాంటి విద్యార్థుల నుండి మాత్రమే. వారు నన్ను ఉత్సాహపరిచారు, నాకు మద్దతు ఇచ్చారు, ప్రోత్సహించారు. నాకు ఉన్న విద్యార్థుల అనుబంధాన్ని నేను మర్చిపోలేను. ఇప్పుడు మిమ్మల్ని ప్రోత్సహించడం, కొత్త శిఖరాలను అధిరోహించేలా ప్రేరేపించడం నా బాధ్యత అని ఆయన ప్రకటించారు. మీకు ఎలాంటి కష్టాలు వచ్చినా మీరు వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలని మీరందరూ నాకు వాగ్దానం చేయాలని నేను కోరుకుంటున్నాను, మీరు కష్టపడి కష్టపడతారు, మీ కలలను సాధిస్తారు, మీ తల్లిదండ్రులు మరియు అనురాగ్ విశ్వవిద్యాలయం మీ గురించి గర్వపడేలా మీరు చేయాలి. నేను యాక్టింగ్‌ని సీరియస్‌గా తీసుకున్నాను మరియు కెరీర్‌గా దృష్టి పెట్టాను మరియు మీ ప్రేమతో నటుడిగా మారగలిగాను. నేను చేయగలిగితే, మీరు కూడా చేయగలరు. నిర్భయమైన కలలు కనేవారిగా ఉండండి. మీరు మీ 100% ఇవ్వండి, ప్రపంచంలోని అత్యుత్తమమైనవి మీ వద్దకు వస్తాయి, అని ఆయన ప్రేక్షకులను ప్రేరేపించాడు, వారు గాలిలో ప్రతిధ్వనించే ఈలలు మరియు చీర్స్‌తో ప్రతిస్పందించారు. అనురాగ్ గ్రూప్ చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విజయ్ దేవరకొండ తెలంగాణ ముద్దుబిడ్డ అని, యూత్ ఐకాన్ అని, కష్టానికి ప్రతీక అని అన్నారు. మీరందరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి. నటుడి ప్రయత్నాలన్నింటికి విద్యార్థులు సహకరిస్తారని ఆయన హామీ ఇచ్చారు. అనుభవజ్ఞుడైన విద్యావేత్త, శ్రీ రెడ్డి అనురాగ్ విశ్వవిద్యాలయాన్ని భారతీయ విద్యారంగంలో లెక్కించదగిన పేరుగా మార్చడంలో వాటాదారులందరి సహాయాన్ని కోరారు . యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ అనురాగ్ మాట్లాడుతూ, నటుడు యువకుడి హృదయ స్పందన, విజయవంతమైన హీరో, నిర్మాత, ఫ్యాషన్ బ్రాండ్ యజమాని, క్రీడా ఔత్సాహికుడు, వాలీబాల్ జట్టు సహ యజమాని మరియు వివిధ మానవతా కారణాలకు మద్దతు ఇస్తున్నాడు. ఆయన కొత్త ఆలోచనలు మరియు సంచలనాత్మక ఆవిష్కరణలను అన్వేషించడం పట్ల మక్కువ కలిగి ఉన్నాడు.

# మోడీకి పుతిన్ ధ్యాంక్స్



**హైదరాబాద్ పెన్ పవర్:**గత మూడు సంవత్సరాలకు పైగా ఉక్రెయిన్–రష్యా యుద్ధం కొనసాగుతోంది. అమెరికా అధ్యక్షులుగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత ఈ వివాదాన్ని పరిష్కరించే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. త్వరలో కాల్పుల విరమణకు అంగీకరించనున్నట్లు కనిపిస్తోంది. అయితే ఈ కాల్పుల విరమణ చర్చలలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ముఖ్యమైన పాత్ర పోషించారు. కీవ్ కాల్పుల విరమణ ప్రతిపాదనపై తొలిసారిగా బహిరంగ ప్రకటన చేసింది. ఉక్రెయిన్–రష్యా వివాదాన్ని పరిష్కరించడానికి చేసిన కృషికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా వంటి ప్రపంచ నాయకులకు రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ కృతజ్ఞతలు తెలిపారు.) బెలారసియన్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకోతో జరిగిన సంయుక్త సమావేశంలో వ్లాదిమిర్ పుతిన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. శత్రుత్వాలను అంతం చేసే ప్రతిపాదనలతో రష్యా అంగీకరిస్తుందని, అయితే ఈ విరమణ దీర్ఘకాలిక శాంతికి దారితీస్తుందని, సంక్షోభానికి మూల కారణాల తొలగిస్తుందనే ఆశతో ముందుకు సాగుతుందని" పుతిన్ అన్నారు. ఉక్రెయిన్ కాల్పుల విరమణకు సంసిద్ధత గురించి మీ అభిప్రాయాన్ని అడిగినప్పుడు, పుతిన్ స్పందించారు. "ఉక్రెయిన్ కాల్పుల విరమణకు సంసిద్ధత విషయానికొస్తే, ఉక్రెయిన్ ఒప్పందంపై ఇంత శ్రద్ధ చూపినందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. మనందరికీ మన దేశీయ వ్యవహారాలను చూసుకోవడానికి తగినంత సమయం ఉంది, కానీ అనేక దేశాల నాయకులు ఈ సమస్యను పరిష్కరిస్తున్నారు. చైనా అధ్యక్షుడు, భారత ప్రధానమంత్రి మోదీ, బ్రెజిల్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సహా అనేక మంది తమ సమయాన్ని దీనికి కేటాయిస్తున్నారు. ఈ ప్రయత్నం ఒక గొప్ప లక్ష్యాన్ని సాధించడమే.. వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాము." అని పుతిన్ పేర్కొన్నారు. సౌదీ అరేబియాలో జరిగిన కాల్పుల విరమణ చర్చలపై పుతిన్ స్పందించారు. ఉక్రెయిన్ కాల్పుల విరమణకు అంగీకరించడానికి సిద్ధంగా ఉండటం అమెరికా ఒత్తిడి వల్లే జరిగిందని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధ ఒప్పందం ట్రంప్ ఎన్నికల వాగ్దానాలలో ఒకటి.

# తిరుమలలో ఘనంగా కుమారధార తీర్థ ముక్కోటి

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి వాయవ్యదిశలో వెలసివున్న శ్రీ కుమారధార తీర్థ ముక్కోటి శుక్రవారం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా కుమారధార తీర్థ ముక్కోటికి విచ్చేసే భక్తులకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా తీర్థానికి విచ్చేసిన భక్తులకు శ్రీవారి సేవకుల సహకారంతో పాలు, కాఫీ, ఉప్మా, పొంగలి, సాంబారు అన్నం, పెరుగన్నం, పులిహోర, మజ్జిగ, తాగునీరు అందించారు. టీటీడీ విజిలెన్స్, పోలీస్, అటవీ విభాగాలు సమన్వయంతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించారు. ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించే కుమారధార తీర్థముక్కోటిని దర్శించి, స్నానమాచరించడం భక్తులు ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. కుమారధార సందర్భంగా మార్గంలో చేసిన ఏర్పాట్లను అన్న ప్రసాదం, ఆరోగ్య విభాగం, అటవీశాఖ, విజిలెన్స్, పోలీసు శాఖ విభాగాధిపతులు పర్యవేక్షించారు.

**ప్రాశస్త్యం**

వరాహ, మార్కండేయ పురాణాల ప్రకారం ఒక వృద్ధ బ్రాహ్మణుడు శేషాచల గిరుల్లో ఒంటరిగా సంచరిస్తుండేవాడు. శ్రీ వేంకటేశ్వరస్వామివారు ప్రత్యక్షమై "ఈ వయస్సులో చెవులు వినిపించవు, కళ్లు కనిపించవు.. అడవిలో ఏం చేస్తున్నావు" అని ప్రశ్నించారు. యజ్ఞయాగాలు ఆచరించి దైవరుణం తీర్చుకోవాలనే తలంపుతో ఉన్నాను అని వృద్ధుడు బదులిచ్చాడు. అనంతరం స్వామివారి సూచన మేరకు ఈ తీర్థంలో వృద్ధుడు స్నానమచరించగా 19 ఏళ్ల నవ యువకుడిగా మారిపోయాడు. ముసలి వయసు నుంచి కౌమార్యంలోకి మారిపోవడం వల్ల ఈ తీర్థానికి 'కుమార ధార' అనే పేరు వచ్చింది. పద్మ, వామన పురాణాల ప్రకారం దేవలోక సేనాధిపతి శ్రీ కుమారస్వామి రాక్షసుడైన తారకాసురిని సంహారం తరువాత శాపవిమోచనం కోసం ప్రయత్నించాడు. శివుని సూచన మేరకు శేషాచల పర్వాతాల్లోని వృషాద్రిలో తపస్సు చేశాడు. అనంతరం ఈ తీర్థంలో స్నానమాచరించి శాపవిమోచనం పొందాడు. సాక్షాత్తు శ్రీ కుమారస్వామివారు స్నానం చేయడం వల్ల ఈ తీర్థానికి 'కుమారధార' అనే పేరు స్థిరపడింది.

# కన్నుల పండుగలా శ్రీ చెన్న సోమేశ్వర స్వామి రథోత్సవం

**హైదరాబాద్ పెన్ పవర్:** సి.బెళగల్ మండలంలోని పోలకల్ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ చెన్న సోమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 5:15 గంటల సమయంలో శ్రీ చెన్న సోమేశ్వర స్వామి రథోత్సవం అశేషమైన జనవాహిని మధ్య కన్నుల పండుగ జరిగింది. ప్రతి సంవత్సరం హోలీ పండుగ రోజున పుబ్బ నక్షత్రంలో శ్రీ చెన్న సోమేశ్వర స్వామి రథోత్సవం నిర్వహిస్తారు. ఈ రథోత్సవాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలతోపాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో భక్తులు, ప్రజలు తరలివచ్చారు. భక్తులు, ప్రజలు జయ జయ నాదాల మధ్య శ్రీ చెన్న సోమేశ్వర స్వామి రథోత్సవం ముందుకు సాగింది.

**అలరించిన ఎద్దుల బండలాగుడు పోటీలు:**

శ్రీ చెన్న సోమేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గ్రామ పెద్దలు, దాతల సహకారంతో పాల పండ్ల ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 18 జతల ఎద్దులు పాల్గొన్నాయి. వీటిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎద్దులకు గ్రామ పెద్దలు, దాతలు బహుమతులు ప్రధానం చేశారు.

**భారీ బందోబస్తు:**

శ్రీ చెన్న సోమేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సి. ఐ తబ్రెజ్, సి.బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి తో కలిసి పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ సభ్యుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై వేటుతో భారతీయ రాష్ట్ర సమితి భగ్గుమంటోంది. దీనిక వ్యతిరేకంగా శుక్రవారం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనానికి పిలుపునిచ్చింది. పార్టీ శ్రేణులు తమ నిరసన ప్రభుత్వానికి తెలియజేసేలా ఆందోళనకార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంతో జగదీష్‌రెడ్డిని బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనకుండా సస్పెండ్ చేశారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిన బీఆర్ఎస్ నేతలు సభలో ఆందోళన చేపట్టారు. మార్షల్స్‌తో వారిని బయటకు పంపించారు. అక్కడి నుంచి నేరుగా అంబేద్కకర్ విగ్రహం వద్దకు వచ్చిన గులాబీ పార్టీ నేతలు అక్కడ ధర్నాకు కూర్చొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై, సభ నడిపిస్తున్న తీరుపై మండిపడ్డారు. రాష్ట్రంలో రాజ్యాంగ హక్కుల హననం జరుగుతోందని ఆరోపించారు. వాటిని సభలో ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష సభ్యులను మాట్లాడనీయకుండా చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరుకే ఇది ప్రజాపాలన అని చేసేవి మాత్రం అప్రజాస్వామిక పనులని విమర్శించారు. కనీసం ఏం జరిగిందో తెలుసుకోకుండా ఏకపక్షంగా జగదీశ్‌రెడ్డి గొంతు నొక్కుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఆయన ఒక్కడికే జరిగిన అవమానం కాదని ఇది ప్రజలకు జరిగిన అవమానంగా అభిప్రాయపడ్డారు. ఆయన ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారనే అక్కసుతోనే ఇలా సస్పెండ్ చేశారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఇచ్చిన హామీలు అమలు అమలు చేయడం చేతకాని విషయాన్ని ప్రజలు గమనించారని అందుకే ప్రభుత్వంపై శాపనార్థాలు పెడుతున్నారని అన్నారు. ఒక్కరి సస్పెండ్‌తో బీఆర్ఎస్‌ను అడ్డుకోలేరని మిగతా సభ్యులు ప్రభుత్వాన్ని సభలో నిలదీస్తామని కేటీఆర్ హెచ్చరించారు. కమీషన్లు, కాంట్రాక్టులు, 420 హామీలు, ఢిల్లీకి మూటలు అన్నింటి సంగతి తేలుస్తామని అన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలు విప్పే కార్యక్రమం మొదలైందనే తనను సభకు దూరం చేశారని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. తనను సస్పెండ్ చేయడానికి ఒక్కటంటే ఒక కారణం కూడా చూపించలేకపోయారని అన్నారు. తాను సభలో మాట్లాడటం మొదలు పెట్టిన వెంటనే అధికార పక్ష సభ్యులు అరవడం స్టార్ట్ చేశారని అన్నారు. కాంగ్రెస్ సభ్యులను కంట్రోల్ చేసి మాట్లాడే ఛాన్స్ ఇవ్వాలని స్పీకర్‌కి రిక్వెస్ట్ చేసినట్టు చెప్పారు. సభ కాంగ్రెస్ పార్టీది కాదని అన్నానే తప్ప తాను ఎక్కడా స్పీకర్‌ను కించపరచలేదని చెప్పుకొచ్చారు జగదీష్ రెడ్డి. కానీ, అనని మాటలను పట్టుకొని నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేశారని అన్నారు. తమకు ఛాన్స్ ఇవ్వకుండా పాతికమంది ఎమ్మెల్యేలతో తిట్టించారని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి క్లాస్ తీసుకున్నారని అందుకే గురువారం హడావుడి చేశారని అన్నారు. తన గొంతు వినపడకుండా ఉండేందుకు సస్పెండ్ చేశారని అన్నారు. ఇలాంటివి చాలానే చూశామని చెప్పుకొచ్చారు. తామంతా కేసీఆర్ సైన్యమని తెలిపారు. ఇలాంటి వాటికి భయపడే ప్రసక్తి లేదని ప్రజల ముందుకు వెళ్లి కాంగ్రెస్ నిజ స్వరూపాన్ని తెలియజేస్తామని వివరించారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి సేవలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి....

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీ పద్మావతి అమ్మవారిని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్ర కు ఆలయం వద్ద ఘన స్వాగతం లభించింది. ముందుగా ఆలయం వద్ద చేరుకున్న మంత్రికి డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ధ్వజ స్తంభానికి మొక్కులు తీర్చుకున్నానంతరం శ్రీ పద్మావతి అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి వేద ఆశీర్వాదం చేయగా అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఏవిఎస్ఓ సతీష్ కుమార్, సూపరింటెండెంట్లు రమేష్, ఆలయ సీనియర్ అర్చకులు బాబు స్వామి తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి,టిడిపి మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, అలిమినేని మధు, దామ సాయి రాయల్, హరి రామ్ రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు, శ్రీరాముల నాయుడుతదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం క్రీడారంగంపైన ప్రత్యేక దృష్టి సారించి క్రీడా మైదానాలు అందుబాటులో తెస్తున్నాం

**హైదరాబాద్ పెన్ పవర్:**నగరపాలక సంస్థ పరిధిలో గల గొల్లవాని గుంట క్రికెట్ మైదానం ను శాప్ చైర్మన్ రవి నాయుడు, మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పరిశీలించారు. శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలోని ఆటోనగర్ నందు స్మార్ట్ సిటీలో భాగంగా గొల్లవాని గుంట క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పనులు పరిశీలించి అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ మైదానం పనులు దాదాపు పూర్తయ్యాయని మరియు 65 మంది సీటింగ్ సామర్థ్యంతో పెవిలియన్ మరియు 315 మంది సభ్యుల సీటింగ్ సామర్థ్యంతో గ్యాలరీ పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అన్ని ప్రాజెక్టుల మొత్తం విలువ రూ. 6 కోట్లు రూపాయలని, అందులో పూర్తయిన పనుల విలువ సుమారుగా రూ. 4.5 కోట్లని తెలిపారు. ఇంకా 1.5 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయాల్సి ఉందని, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు అదనముగా శాప్ వారి నుండి 2 కోట్లు నిధులను మంజూరు చేస్తామని శాప్ చెర్మన్ తెలిపారన్నారు. మన రూరల్ స్పోర్ట్స్ అయినటువంటి కబడ్డీ, కోకో వాలీబాల్ వంటివి ఇందులో నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్రికెట్ పిచ్ లను ఈ నెలలోనే అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మిగిలిన పనులు సకాలంలో పూర్తిచేసి శాప్ అథారిటీ వారికి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. దాని నుండి వచ్చే ఆదాయాన్ని దాని అభివృద్ధి పనులకు, స్టేడియం నిర్వహనకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ డ్రై స్టోన్ పిచింగ్ మరియు వాకింగ్ ట్రాక్, బండ్ లైటింగ్, రైలింగ్, బండ్ లైటింగ్ మరియు హార్టికల్చర్ అభివృద్ధి పనులు, 3 పిచ్‌లతో కూడిన క్రికెట్ మైదానం, హై మాస్ట్ లైటింగ్, గడ్డి టర్ఫింగ్, డ్రెయిన్లు మరియు పెవిలియన్ తదితర పనులు సకాలంలో పూర్తి చేస్తాం అన్నారు.

మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ స్మార్ట్ సిటీ లో భాగంగా ఈ క్రికెట్ మైదానాన్ని అభివృద్ధి చేస్తున్నామని, నగర వాసులకు అనుకూలమైన ప్రదేశం అని, ఈ మైదానం నగర నడి బొడ్డున ఉన్నందున క్రీడ ప్రియులకు, ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. అతి త్వరలో పనులు పూర్తి చేసి స్పోర్ట్స్ అథారిటీ వారికి అప్పగించడం జరుగుతుందన్నారు.

శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడా, విద్య, వైద్య టూరిజం ఇతర రంగాల్లో గతంలో ఎప్పుడూ లేని విధంగా కొత్త జిల్లాలో వివిధ కార్యక్రమాలు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. తిరుపతిని క్రీడా హబ్, సంస్కృతిక హబ్ , టూరిజం హబ్ గా మార్చాలని రాష్ట్ర ముఖ్య మంత్రి గారు ధృడ సంకల్పంతో ఉన్నారన్నారు. వారి ఆదేశానుసారం ఇప్పటికే శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ గారి చొరవతో దాదాపు 80 శాతం పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. గొల్లవాని గుంట క్రీడా మైదానం అందుబాటులోకి వస్తే జిల్లా నుండి ఎంతో మంది క్రీడాకారులను తయారు చేయవచ్చు అన్నారు. ఈ మైదానంలోనే స్థానికులకోసం కబడ్డీ, కోకో, వాలీబాల్ వంటి ఇతర క్రీడల కొరకు ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ తీసుకొస్తున్నామన్నారు. క్రికెట్ ఆటకు పిచ్ ను సిద్ధం చేస్తామని, త్వరలోనే ఈ మైదానాన్ని సంపూర్తిగా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి నగరపాలక సంస్థ ఎస్ ఈ సురేంద్ర, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, స్పోర్ట్స్ సిబ్బంది మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరుస యాక్సిడెంట్లు చేసిన డ్రైవర్‌ను పట్టుకున్న ట్రాఫిక్ ఎస్సై



**హైదరాబాద్ పెన్ పవర్:**
నగరంలో హిట్ అండ్ రన్ కేసు నమోదైంది. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ లోని జగద్గిరిగుట్ట, షాపూర్ లలో ఓ కారు బీభత్సం సృష్టించింది. జగద్గిరిగుట్ట ఔట్ పోస్ట్ ప్రయాణికులను గుద్ది ఆపకుండా వెళ్లిన కారు.. షాపూర్ లో మరికొంతమందిని ఢీకొట్టింది. వరుస రోడ్డు ప్రమాదాలు చేసి దూసుకుపోతున్న కారును పోలీసులు చాకచక్యంగా అడ్డుకున్నారు. డ్రంకన్ డ్రైవ్ చేయగా మద్యం మత్తులో ఉన్నాడని తేలింది. స్థానికులు ఆవేశంతో డ్రైవర్ ను చితకబాదారు. ఓ కారు జగద్గిరిగుట్ట వద్ద కొందర్ని ఢీకొట్టింది. కారు ఆపేందుకు చూడగా దూసుకెళ్లింది. ఛేజ్ చేసి రాళ్లతో కొట్టినా కారును అందుకోలేకపోయారు. కొందరు ప్రయాణికులకు గాయాలు కాగా.. చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. తరువాత షాపూర్ లోనూ మరికొన్ని వాహనాలను, ప్రజలను ఢీకొట్టి దూసుకెళ్తున్న కారు ఘటనపై జిడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ సందీప్ చాకచక్యంగా వ్యవహరించి కారును అడ్డుకున్నారు.ట్రాఫిక్ సిగ్నల్ నిలిపివేసి, కారును ఆపి నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. డ్రంకన్ డ్రైవ్ టెస్టులు చేయగా డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని తేలింది. ఆవేశానికి లోనైన ప్రయాణికులు ప్రమాదం చేసి పరారవుతున్న డ్రైవర్ ను

చితకబాదారు. సూరారం పోలీసులు హిట్ అండ్ రన్ కేసు నమోదు చేసి, కారు నడిపిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. హ్యుండయ్ అమేజ్ కారు తమిళనాడులో రిజిస్ట్రేషన్ అయింది. ప్రమాదానికి కారణమైన కారు ౨ఔ70 యా6815 అని పోలీసులు తెలిపారు.మద్యం మత్తులో వాహనాలు నడిపి డ్రంకన్ కేసుల్లో చిక్కుకుంటే సమస్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఒకరి మద్యం మత్తు వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టివేస్తుంది. మద్యం సేవించిన సమయంలో ప్రత్యామ్నాయ డ్రైవింగ్ మార్గాలు చూసుకోవాలని, లేకపోతే క్యాబ్ లాంటివి బుక్ చేసుకుని ప్రయాణాలు చేయడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు అని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.